

# అమృతహృదయాలు


వీరుభొట్ల సత్యనారాయణమూర్తి


*మనిషి మాయమైనా మనిషి రూపం మనసునుంచి తొలగిపోదు. ఆ స్మృతికే అంకితం అవుతుంది ప్రేమికుని జీవితం. కనుకనే వాస్తవంతో పొత్తు కుదరదు, మరి.*

**రమారమి** పది సంవత్సరాల క్రిందటి మాట. నేనూ, ఓ స్నేహితుడూ కలిసి ఉత్తర దేశమంతా తిరిగిరావాలని ఏర్పాటు చేసుకున్నాము. కలకత్తా, కాశీ, గయ, హరిద్వారం, ఢిల్లీ తిరిగాము. ఢిల్లీలో నా స్నేహితునికి సన్నిపాతం వచ్చింది. పదిహేను రోజులు గడిచాయి. ఎంతకూ తగ్గుముఖం పట్టలేదు. వాళ్ళ తలిదండ్రులకు వైరిచ్చాను. నాలు రోజుల్లో వారు వచ్చారు. వాళ్ళ వచ్చిన మరి నాలు రోజులకు అతను మనుషుల్లో పడ్డాడు. ఒక్కటే ఒక్క కోరిక నా హృదయంలో అసంపూర్ణంగా విలిచిపోయింది. అది ప్రయాగ చూద్దామని. అతన్నీ, వాళ్ళ తల్లితండ్రులనూ కూడా రమ్మన్నాను. కాని అందుకు వారు సమ్మతించలేదు. నా స్నేహితుడు కూడా క్షమాపణ పూర్వకంగా నా కళ్ళల్లోకి చూస్తూ, తాను దురదృష్టవంతుణ్నానీ, తనకు త్రివేణీ సంగమంలో స్నానంచేసే యోగ్యత లేదనీ చింతిస్తూ, తన అశక్తతను వెల్లడి చేశాడు.

ఇహ నే నొక్కణ్ణే ఒంటరిపక్షిమల్లే అలహాబాదు బయల్దేరాను. నల్లని ఆకాశంమీద చుక్కలు మెరుస్తున్నాయి. రైలు చీకటిని చీల్చుకుంటూ వేగంగా పరుగిడుతున్నది. నేను కూర్చున్న రెండవ తరగతి పెట్టెలో నాకు ఎదురుగా ఒక సన్నటి వ్యక్తి కూర్చున్నాడు. పచ్చని ఆరోగ్యవంతమైన శరీరమూ, ఉంగరాలు తిరిగి పైకి ఎగదువ్వబడిన మెరిసే దట్టమైన నల్లని క్రాపూ, సువిశాలమైన ఫాలమూ, కొన తేలిన గడ్డమూ—అతన్నెక్కడో చూసినట్లూ, ఎరుగున్న మొహంలా కనిపిస్తున్నట్లూ అనుభూతి పొందాను. అతనుకూడా నావంక తదేకంగా చూడసాగాడు.

# అమృతహృదయాలు

మొగల్‌షరాయ్ స్టేషనులో రైలాగింది. స్వదేశంలోని మిత్రులందరికీ తెనుగులో నా ప్రయాణాల గురించి రాత్రంతా మేలుకుని ఉత్తరాలు వ్రాస్తూనే ఉన్నాను. అతను నా వైపు తిరిగి నా కళ్లల్లోకి ప్రాధేయపూర్వకంగా చూస్తూ, "కాస్త నా పెట్టే, బెడ్డింగూ చూస్తూంటారా? అలా రెస్టారెంట్‌లోకి వెళ్లి కొంచెం కాఫీ తాగి వస్తాను" అన్నాడు స్వచ్ఛమైన తెలుగులో.

నేను తెలుగులో వ్రాస్తూన్న ఉత్తరాల్ని బట్టీ, నా బెడ్డింగు పక్కనే పడి ఉన్న ఒక తెనుగు నవలా, ఒక సుప్రసిద్ధ తెనుగు వారపత్రికనుబట్టీ అతను నేను తెలుగువాణ్ణని గ్రహించి ఉంటాడనుకున్నాను. ఆ కంఠస్వరం సుపరిచితమైనదిగా కనపడింది.

"మిమ్మల్నెరుగుదున్నట్లూ, ఎక్కడో చూసినట్లూ ఇందాకణ్ణించీ అనిపిస్తోంది... మీ పేరుగాని భూషణం కాదుగదా?" అన్నాను అతని ప్రశ్నకు సమాధానంగా అతని వంక అనిమేషంగా చూస్తూ.

అతను కళ్లద్దాలు తీసి నా వైపు సూటిగా కొద్దిసేపు చూసి "నువ్వా శేఖరం! నేనేరా. భూషణాన్నే! ఎక్కడ వాళ్తేరు? ఎక్కడ ఉత్తరప్రదేశ్? ఇక్కడేదైనా ఉద్యోగమా?" అంటూ ప్రశ్నలవర్షం కురిపించి కావిలించుకున్నాడు.

భూషణం ప్రశ్నలన్నింటికీ క్లుప్తంగా సమాధానాలిచ్చాక, ఇద్దరం రిఫ్రెష్‌మెంటు రూముకు నడిచాము. కాఫీ తాగాక సమస్త విషయాలూ చెప్పుకున్నాము. భూషణం మద్రాసులో డాక్టరు కోర్సు పూర్తిచేయగానే వాళ్ల నాన్నగారికి లక్నోనుంచి అలహాబాద్ బదిలీ అయిపోయిందిట. అలహాబాదులోనే ప్రాక్టీస్ పెడితే మంచిదని ఆయనా, తదితర స్నేహితులూ సలహాయిస్తే, నాలుగేళ్లనుంచీ అక్కడే ఉంటున్నాననీ, తన రోజులు బాగా ఉన్నాయనీ, రెండు చేతులా పుష్కలంగా ఆర్జిస్తున్నాననీ, ఒక పెద్ద బంగళా కొన్నాననీ, ఈ నాలుగేళ్లలో రెండు లక్షలవరకూ సంపాదించాననీ, ఆర్నెల్ల క్రిందటే తండ్రిగారు పక్షవాతంతో పోయారనీ చెప్పాడు. ప్రయాగలో ఉన్నన్నాళ్ళూ మా ఇంట ఆతిథ్యాన్ని తప్పక స్వీకరించాలి అన్నాడు. విశాఖపట్నంలో మేం కాలేజీ చదువు సాగించిన రోజులనూ, బీచిలో చేసిన షికార్లనూ, పాత మిత్రులనూ ఒక్కసారి స్మృతికి తెచ్చుకున్నాము.

భూషణం నిజంగా నాకు సమస్త సౌకర్యాలూ కలగజేశాడు. తన కార్లో ఊరంతా తిప్పి చూడవలసిన ప్రదేశాలన్నీ చూపించాడు. తన డిస్పెన్సరీ, బంగళా, అంతా ప్రతి గది చొప్పునా చూపించాడు. నాకోసం ఒక చక్కని గది ప్రత్యేకంగా ఏర్పాటు చేశాడు. త్రివేణీ సంగమంలో మనసారా స్నానం చేశాను. వాళ్లింట్లో నాలుగు పూటలుండి వెళ్లిపోతానన గానే ఇంకో వారంరోజులు ఉండమని బలవంతం చేశాడు.

భూషణం, నేనూ ప్రగాఢ స్నేహితులం కాదు. అతనూ, నేనూ ఒక కాలేజీలో చదువుకున్నాము. అంతే. కనీసం ఒక ఊరివారమూ కాదు. అయినా అతను చేస్తూన్న ఆదరణకూ, చూపిస్తూన్న ఆప్యాయతకూ ముగ్ధుణ్నయిపోయి మనస్సులోనే అతనికి చాలాసార్లు కృతజ్ఞతను వెల్లడిచెయ్యకుండా ఉండలేకపోయాను.

ఆ యింట్లో నన్నెక్కువగా ఆకర్షించినదీ, ఆశ్చర్యపరిచినదీ దేవకి. అంటే భూషణం భార్య. నాతో ఎంతో కలివిడిగా చనువుగా అరమరికలు లేకుండా మాట్లాడేది ఎన్నో విషయాలు చెప్పేది. ఎన్నో విషయాలు తెలుసుకొనేది. ఇరవైనాలుగ్గంటలూ ఏవేవో మాట్లాడుకునేవాళ్లము. మా నవ్వుల్లో, సంభాషణల్లో భూషణంకూడా పాల్గొనేవాడు. అతని సంస్కార హృదయానికీ, సభ్యతకూ హృదయంలో ఎంతో ఆనందించాను. మేము గట్టిగా నవ్వుకున్నా, మాట్లాడుకున్నా అతనుకూడా మాతో నవ్వేవాడు. మేం ముగ్గురం కార్లో షికారుకు వెళ్లేవాళ్లము.

ఇంత కొద్దికాలంలో ఆమె అంత చనువుగా నాపట్ల ప్రవర్తించడం నాకే ఆశ్చర్యజనకంగా కనపడి అందుకు కారణాన్ని మనస్సులో తర్కించుకొనగా, కొన్ని కారణాలు ఈలగా నా మనస్సులో అగుపడ్డాయి. నా స్వల్ప వయస్సులో నే చేసిన సుదీర్ఘ ప్రయాణాలూ, నా సంభాషణా చాతుర్యమూ, సంస్కార హృదయమూ, నాలోని విజ్ఞానసంపదా, నేను ఏ విషయాన్నైనా ఒక చక్కని కథ చెప్పినట్లు చెప్పడం, నా హృదయవిశాలతను ఆమె అర్థం చేసుకొనడం, బూజుపడ్డ పాత సంప్రదాయాలూ మూఢ విశ్వాసాలూ సంకుచిత దృష్టులూ వీటికి నే నెడంగా ఉంటానని ఆమె గ్రహించడం కొన్ని కారణాలుగా తోచాయి.



క్రీస్తు భగవానుడు

వర్ణచిత్రం—సంపత్ కుమార్ (మద్రాసు-16)

ఒకనాడు మాటల ప్రస్తావనలో "ఎన్నాళ్లనించో మిమ్మల్ని ఒకాటి అడగాలనుంది. కొంపతీసి మీరు కథకులుగాని కాదుగదా?" అని అడిగింది దేవకి.

"చూడండి, దేవకిగారూ, అలాంటి వరప్రసాదితమైన నేర్పూ, అందుక్కావలసిన ఓర్పూ మనలో లేవు. నామాటలు చూసి నేనేదో మహాకవిననీ, గొప్ప కథకుణ్ణనీ పొరపాటు పడతారేమో! నన్ను గురించి ఆకాశమంత ఎత్తుగా ఊహలు చెయ్యకండి. కాని, ఒకటిమాత్రం నిజం. విచక్షణ లేకుండా కనిపించిన పుస్తకమల్లా చదవడం నాలోని ముఖ్య బలహీనత."

"మీరు ప్రయత్నించకగానిలేకుంటే మీకున్న అనుభవాలూ, మీరు చేసిన దీర్ఘప్రయాణాలూ మిమ్మల్ని సుప్రసిద్ధ రచయితగా చేసేందుకు తప్పక దోహదం చేసేవి."

ఆ ప్రశంసకు మనస్సులో ఉబ్బి తబ్బిబ్బయ్యాను. భూషణంకూడా ఆమాటే అన్నాడు.

వాళ్లిద్దరూ నామీద కురిపిస్తూన్న అవ్యాజమైన అభిమానానికీ, అనురాగానికీ ఆశ్చర్యమూ, ఆనందమూ కలిగాయి. ముఖ్యంగా దేవకి నాపట్ల అతి చనువుతో పాత మిత్రునితో మాట్లాడినట్లు మాట్లాడ్డం ఏమీ ఎబ్బెట్టుగా తలచని భూషణం, అనుమానించడానికి అనేక అవకాశాలున్నా చెక్కు చెదరకుండా నిశ్చలంగా గంభీరంగా మా నవ్వుల్లో హాస్యాల్లో తనూ భాగస్వామి అయ్యే భూషణం నాకు అసాధారణ పురుషునిమల్లే అగుపడ్డాడు. అతని విశాల హృదయానికి హృదయంలో జోహారు లర్పించాను.

చైత్ర శుద్ధ పూర్ణిమా నిశి. ఆకులు కదలటం లేదు. గాలి స్తంభించింది. పుణ్య పురుషుని మనసులోని దివ్యభావాల్లా నీలాకాశంలో చుక్కల దీపాలు వెలుగుతున్నాయి. ఆకాశం రాసులు రాసులుగా చిక్కని చీకటిని భూమిమీదకు జారుస్తున్నది. నిండు చంద్రుని నల్లమబ్బులు దుష్ట రాక్షసుల్లా మింగివేసినాయి. సన్నగా వాన ముసురు. మేడమీది విశాలమైన డాబా మీద పక్కలు ఏర్పాటు చేశారు. తృప్తిగా భోజనం చేసి, వరండాలోని వాలు కుర్చీలో కూర్చుని ఆలోచనల వలలో పడ్డాను. రేపే ప్రయాణం పెట్టుకున్నాను. ఇంటికి త్వరగా వెళ్లి అక్కడ చక్కబెట్టుకోవలసిన కార్యక్రమాల గురించి మనస్సు చురుగ్గా పనిచేయ నారంభించింది. ఆరాత్రి భోజనం ఎంతో రుచిగా స్వయంగా వండింది దేవకి. అలహాబాదులోని ఆఖరి భోజనం అదేగదా అనీ, జీవితంలో మళ్లీ యింత ఆదరణా

ఆప్యాయతా కనుపరిచే స్నేహితుడూ, ఉత్తమ హృదయాలూ, సంస్కారులతో చెలిమి ఎన్నడు లభిస్తుందో గదా అని అనుకోసాగాను.

నెమ్మదిగా ఆకులు కదలడం మొదలెట్టాయి. చల్లనిగాలి మెల్లగా వీచ సాగింది. డాబా మీది దవనం మరువం కుండీలమీద నుంచీ పెరటిలోని మల్లె పందిరినుంచీ పరిమళాన్ని మోసుకువస్తున్న గాలి మనస్సును మత్తెక్కిస్తూ అపూర్వ భావనా జగత్తులో ముంచి వేస్తున్నది. విశాల జగత్తంతా పాదరస ప్రవాహంలో స్నానం చేస్తున్నట్టుంది ఆ వెన్నెల్లో. అదే నేను ఆ ఊరులో గడపబోయే చరమరాత్రి. చేసిన యాత్రలూ, తిరిగిన ఊళ్ళూ ఒక ఎత్తుగా, ఈ అలహాబాదులోని రోజులు ఒక ఎత్తుగా కనిపించాయి.

మేడక్రింది హాల్లోని జపాను గడియారం సంగీతం పాడుతూ ఎనిమిది గంటలు కొట్టింది. క్రిందనుంచి, కొండమీదనుంచి సెలయేరు దూకే చప్పుళ్లమల్లే నవ్వులు వినిపించాయి. వాళ్లిద్దరూ భోజనం చేస్తున్నారు. ఎంత అనురాగపూరిత దాంపత్యం వారిది! అలా ఆలోచిస్తూ కూర్చున్నాను.

ఇంతలో భూషణం మేడమీదికి వచ్చాడు. అతను ఇచ్చిన రసగుల్లావంటి కిళ్లీ వేసుకున్నాను. టిన్నులోంచి సిగరెట్లు తీసుకుని యిద్దరం కాల్చుకున్నాము. అరగంటలో ఎన్ని విషయాలు దొర్లిపోయాయో! మూడు మంచాలపైన పరిచిన తెల్ల దుప్పట్లు వెన్నెల్లో వెండి రేకుల్లా మెరుస్తున్నాయి. గదిలోని అద్దాల బీరువాలోంచి భూషణం ఒక చక్కని ఉన్ని పాంటూ, ఉన్ని కోటూ, ఒక సిగరెట్టు కేసూ, సంగీతంపాడే లైటరూ తీసి నాకిస్తూ, "నా యీ చిన్న కానుకలను మన్నించి జ్ఞాపకార్థం స్వీకరించాలి" అన్నాడు.

పూర్వజన్మ సంబంధంలా అగుపించింది భూషణం హృదయంలోని ఆదరం. "ఇవన్నీ నాకెందుకురా?" అన్నాను. అతను సమాధానంగా నవ్వాడు.

మళ్లీ ఎన్నాళ్లకు కలుసుకుంటామో అనుకున్నాము. రేపే వెళ్లాలనేసరికి కళ్ళు కొద్దిగా చెమర్చాయికూడా. అందుకు కారణం వారిద్దరి అవ్యాజమైన స్నేహాదరణలు. కొంతసేపు రేడియోలోంచి వస్తున్న హిందీ పాటలు విన్నాము. దేవకి మెట్లమీదినుంచి డాబామీదికి వచ్చింది. వెన్నెలా, గులాబీరేకులూ, దంతమూ, మంచి గంధమూ వీటి మిశ్రమంతో తయారు చేసినట్లున్నది ఆమె ఒళ్ళు. ఆశ్చర్యపోయాను. సెట్టుమీదికి వెళ్లబోయే సినీతారలా అలంకరించుకొన్నది. ఇంతవరకూ మనస్ఫూర్తిగా చెప్పాలంటే ఆమె శరీరసౌందర్యం గురించి ఆలోచించనేలేదు. ఆమె నాపట్ల, నా సంభాషణపట్ల కనబరిచే ఆసక్తికి ఆనందిస్తూ, ఆమె హృదయ సౌందర్యానికి అనేక ఊహాలు మనస్సులో నిర్మించుకొన్నాను. ఆరాత్రి నిజంగా ఆమె అప్సరసలా కనబడింది. తలనిండా తురుముకున్న మల్లెపువ్వులనుంచి వస్తున్న సువాసనలతో గాలి గుబాళించి పోతున్నది. లేత నీలిరంగు చీర కట్టుకొని గులాబీరంగు చోళీ తొడుక్కొన్నది. పాట్లాలలాంటి ఆమె రెండు చేతుల్లో ఒకదానికి రెండే రెండు గాజులూ, రెండోదానికి బంగారు రిస్టువాచీ ఉన్నాయి. రౌండ్ టేబిలుమీది ఫాను గాలికి ఆమె మెరిసే నల్లని ముంగురులు కదలి అందంగా కణతలపై పడుతున్నాయి. తమలపాకులు వేసుకున్న ఆమె పచ్చటి ఎర్రటి పెదిమల్లో కోటి ఇంద్ర ధనుస్సులు విరిశాయి; లక్ష రోజాలు విచ్చుకున్నాయి. ఆ సమయంలో ఆమె కోటి మల్లెపువ్వులు పూచిన మల్లె తీగ మల్లే ఉంది. వాన్‌గో చిత్రించినట్లున్న ఎర్రని పచ్చని అధరం ఆమె హసిస్తున్నప్పుడు చలిస్తుంటే తీర్చైన సన్నని తెల్లని పలువరుస నీలి మేఘాల మధ్య మెరపులా తళుకు లీనుతున్నది.

అలా ముగ్గురం గంటసేపు కూర్చుని తనివి తీరా కబుర్లు చెప్పుకున్నాము. ఇంతలో క్రింద నుంచి టెలిఫోను గణగణమంది. భూషణం క్రిందకు వెళ్లాడు. రెండు నిమిషాల తరువాత పైకివచ్చి "ప్రొఫెసర్ నిరంజనఘోష్ గారికి జ్వరం తీవ్రంగా ఉందట. నేవెళ్లి అరగంటలో వస్తాను" అని వెంటనే విమానంలా క్రిందికి దూసుకొని, గారేజీలోంచి కారు తీసుకొని, మధుర స్వప్నంలా క్షణంలో వెళ్లిపోయాడు.

నేను ఇరుకున పడ్డట్టయింది. ఈ ఒక్క రాత్రి నా జీవితంలోని పరీక్షాదినమేమో అనుకొన్నాను. భూషణం వెళ్లిపోయాడు. నేను కూడా అతనితో వెళ్లిపోతే బావుణ్ను. దేవకిని చూడగానే భయమేసింది. ఆమె కోలకళ్లలో జ్వలించే సౌందర్యం నన్ను కాల్చేసేటట్లుంది. మేమిద్దరం క్షణిక దౌర్బల్యాలకు లోనై పరిస్థితులకు బానిసలైపోతే? శరీరం వణికింది. ఆ భయంకరమైన ఊహను వెంటనే తుంచివేశాను. నా నరాల్లో రక్తం రైలులా పరుగెత్తింది. కత్తెరబోనులో చిక్కుకున్నట్లు అనుకున్నాను. మనశ్శాంతికోసం సిగరెట్టు ముట్టించాను.

పావుగంటసేపు మా ఇద్దరి మధ్యా నిశ్శబ్దం రాజ్యమేలింది. నేను మంచం అంచున కూర్చున్నాను. ఆమె మూడో మంచంమీద కూర్చుంది. మా యిద్దరి మధ్యా భూషణం మంచం వెన్నెల్లో తెల్లదుప్పటితో మెరుస్తున్నది.

కొంచెం సేపయ్యాక నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ "శేఖరంగారూ! ఏదేనా కథ చెప్పండి!" అంది దేవకి నవ్వుతూ.

"నేను ఆదిలోనే చెప్పలేదూ, నేను కథకుణ్ణి కాదని?"

"కావచ్చు. అయినా మీ జీవితంలోని దీర్ఘ ప్రయాణాలలోని ఒక్క అనుభవం చెప్పండి. మీ మనస్సులో చెరగని ముద్ర వేసిన ఒకానొక అనుభవం, ఒక సంఘటన చెప్పండి. ఇంతలో వారు వస్తారు. కాస్త కాలక్షేపమవుతుంది."



తిప్పిచూస్తే రెండు ముఖాలు

చిత్రం — రావాడకృష్ణ (ధవళేశ్వరం)

నేను భయంకరంగా ఊహించి చలించిన మనస్సును కుదుటపరుచుకొని, మేమిద్దరం పరిస్థితులకు వారసులు కాకుండా ఈ యింటినుంచి మంచి జ్ఞాపకాలను హృదయంలో పదిలపరుచుకొని, మంచివాడ ననిపించుకొని వెళ్లేందుకూ, ప్రకృతి ప్రసాదిస్తున్న అవకాశాన్ని గమనించనీయకుండా, క్షణిక దౌర్బల్యాలకు మనస్సులో తావీయకుండా, నన్ను నేను మరిచి ఆమెను మరిపించేటట్లుగా ఒక కథ చెప్పడమే కర్తవ్యం అని నిశ్చయించుకొన్నాను.

జీవితంలో ఒక స్త్రీ అనుభవాలపుట్ట అయిన నా జీవితంలోని ఒక అనుభవాన్ని వినగోరడం ఇదే ప్రథమం. మనస్సు గత జీవితంలోని అనుభవాలను తిరగదోడుతున్నది. హఠాత్తుగా ఒకనాడు నన్నీవిధంగానే ఆదరించిన శ్రీపతీ, భారతీ జ్ఞాపకానికి వచ్చారు ఆనాటి అనుభవం జీవితంలో మరువలేనిది. అదే చెప్పాలనుకొన్నాను.

దేవకి వైపు నిశ్చలంగా చూస్తూ, "అవాస్తవికంగా కనపడవచ్చు. కాని, నే కళ్ళారా చూసిన సంఘటన అది. చెప్పనా? తీరా చెబితే నే కల్పించాననీ, ఇది నమ్మదగిన విషయం కాదనీ త్రోసిరాజంటారా? నా జీవితంలోని మరిచిపోలేని అనుభవం అది. చెప్పమంటే చెబుతాను. వింటే కళ్లమ్మట నీళ్ళు తిరుగుతాయి" అన్నాను.

"చెప్పండి."

నేను గొంతు సవరించుకొని సిగరెట్టు అంటించాను.

## 2

ఐదేళ్లక్రితం అనుకుంటాను. ఏదో వ్యాపారం పనిమీద వెంకటగిరి వెళ్లాను. వెంకటగిరిలో నా స్నేహితుడు శ్రీపతి హైస్కూలు హెడ్మాస్టరు. అతని భార్య భారతి. ఆమెది మా ఊరే. శ్రీపతి మా ఊరు తరుచూ వస్తూండేవాడు. అలా మా పరిచయం ప్రారంభమై చివరికి ప్రగాఢ మిత్రులమై

## తెల్ల మచ్చలు

స్వేతారి తెల్ల మచ్చలకు (బొల్లి) ఉపయోగకరమైన ఔషధం. 15 రోజుల మందు ప్రచారంకోసం ఉచితంగా పంపబడుతుంది. వ్యాధియొక్క పూర్తి వివరాలు వ్రాయండి. ఉత్తరాలు ఇంగ్లీషులో గాని, హిందీలో గాని వ్రాయండి.

**SRI KRISHNACHANDRA VAIDYA (A.V.) P.O. KATRISARAI (GAYA).**

# అమృతహృదయాలు

నాము. నేను వెంకటగిరి వెళ్లి వాళ్లింటికి వెళ్లగానే శ్రీపతీ, భారతీ మీమల్లేనే చాలా ఆదరణ చూపించారు. శ్రీపతిది డాబాలోగిలి. ఆ డాబా మీది ఒక గదిని నాకు ఏర్పాటు చేశారు. అతని తల్లిగారు కూడా నన్ను ఎంతో మర్యాద చేశారు. రెండు రోజుల తర్వాత స్కూలుఫైనలు పరీక్షల సందర్భంలో అతను జరూరుగా నెల్లూరు వెళ్ళవలసివచ్చింది.

నేను ఒంటరినైపోయాను. మేడగదిలోకి భారతి కాఫీ తీసుకువచ్చేది. ఆమె మీలా కలుపుగోరుమనిషి కాకపోయినా, నాదగ్గర కలివిడితనం చూపకపోయినా, నన్ను చూసి సిగ్గుపడి దూరంగా ఉంటూ ఉండినా, నేనంటే గొప్ప వాత్సల్యం కనపరిచి, సొంత సోదరునిలా ఆదరించింది. అప్పుడుకూడా సెలవురోజులు. రాత్రుళ్ళు నిద్రవచ్చేది కాదు. డాబామీద పచార్లు చేస్తుండేవాణ్ని.

ఒక నల్లని అమావాస్య రాత్రి డాబామీద వాలుకుర్చీ వరుచుకుని ఆలోచిస్తున్నాను. మేఘాలులేని నీలాకాశంలో నక్షత్రాలు నీలి చీరమీది తెల్లటి జరీ పువ్వుల్లా ప్రకాశిస్తున్నాయి. గాలి స్తంభించిపోయింది. కీచురాళ్ల ఎడతెగని రొదా, ఎక్కడో సుదూరంగా ఊరి కుక్కల అరుపూ తప్ప లోకం అంతా నిద్దర ముసుగులో దూరింది. భారతీ, వాళ్లత్తగారూ క్రింద గదుల్లో పడుకున్నారు. రాత్రి పది కొండు దాటింది. ఇంతలో ఒక కంఠస్వరం వీణానాదంలా గాలి తెరలలో ప్రవహించిపోయింది.

జీవితంలో అంత మధురమైన గానాన్ని వినడం అదే మొదటిసారి. కొంతసేపు ఆ పాట ఎక్కణ్నించి వస్తున్నదా అని డాబా అంతా పరిశీలించాను. మా డాబా కెదురుగా ఉన్న రెండంతస్తుల మేడలోని రెండవ అంతస్తునుంచి ఆ పాట వస్తూ నా శ్రవణేంద్రియానికి విందు చేస్తున్నదని గ్రహించాను. హృదయాన్ని అమర లోకాల్లోకి తీసుకొనిపోయే చక్కని గానానికీ, మనస్సును పరవశంచేసి, ఊహల ఉయ్యాలల్లో ఊగించేసి, ఆనందమూ, కన్నీళ్లూ ఏకకాలంలో గుండెలో పొంగించే సారస్వతానికీ పొంగిపోయే నా హృదయం ఆ పాట పాడుతూన్న కోమలాంగిని కళ్లారా చూడాలని ఉబలాటపడింది. ఒక్కసారి ఆమెను చూస్తే ఇహ జీవితంలో నేను చూడగోరేది ఏమీ ఉండదని అనిపించింది.

పావుగంటసేపు ఆ గానం నన్నలా పరవశం చేసి నన్ను పాలసముద్రంలో ముంచెత్తివేసింది. నే నలానే కొయ్యబారి ఒళ్ళు మరిచి దిగ్భ్రాంతితో నిలుచుండిపోయాను. కన్నార్పకుండా ఆ మేడకేసి చూస్తూ నిలబడ్డాను.

హఠాత్తుగా నా కళ్లు బైర్లు కమ్మాయి. తెల్లని చీర ధరించిన ఒక వ్యక్తి మేడమీదికి రావడం జరిగింది. ఆమె తలలోని నన్నజాజుల పరిమళం గాలిని చీల్చివేస్తూ నావద్దకు వచ్చి, నా శరీరంలోని అణువణువును అలిమేసుకున్నది. ఆమె ముఖం చూడాలనే ఉబలాటం నాలో ద్విగుణీకృతం అయిపోయింది. ఆమె వీపు మాత్రమే నాకు కనపడ్డది.

(సశేషం)

## దిగువ వ్యాధులతో



1. పోలియో, 2. పక్షవాతం:ముఖం, మెడ, నడుం, అవయువాలు, శరీరం ఒక పక్కం లేక శరీరమంతా. 3. కండరాల ఎట్రఫీలేక డిస్ట్రఫీ, 4. అధిక రక్తంపోటు 5. చెవుడు, 6. మూగ లేక నత్తి, 7. గ్రుడ్డి, లేక మెల్ల 8. మానసిక రుగ్మతతో బాధపడేరోగులు కవిరాజ్ ఓంప్రకాశ్ ఎం. ఏ., భిషగాచార్య ధన్వంతరి, రిజిస్టర్డు ప్రాక్టీషనర్ (ఢిల్లీ)ని దిగువచోట్ల సంప్రదించవచ్చును.

విజయవాడ— 5—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, మ. 2 గం. నుంచి సా.4 గం. వరకు, మాడరన్ కెఫె, గవర్నర్‌పేట, ఫోను: 3749.

మచిలీపట్నం— 6—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, మ. 2 గం. నుంచి 3 గం. వరకు, ఇంద్రభవన్, బోర్డింగ్ అండ్ లడ్జింగ్, ఫోను: 16.

గుంటూరు— 7—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, మ. 2 గం. నుంచి 3 గం. వరకు, ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోను: 181.

రాజమండ్రి— 8-9-63 ఉ. 8 గం. నుంచి మ. 12గం.వరకు,మ. 2 గం.నుంచి 3 గం.వరకు, శాంతినివాస్, మెయిన్ రోడ్డు, ఫోను: 22 ఎ.

విశాఖపట్నం— 9—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, సా. 3 గం. నుంచి 4 గం. వరకు, రోజ్ లాండ్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, 10/50, మెయిన్ రోడ్డు, ఫోను: 174 ఎ.

కాకినాడ— 10—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, హోటల్ వసంతవిహార్, మెయిన్ రోడ్డు, ఫోను: 286.

నెల్లూరు— 11—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12గం. వరకు, మ. 2 గం. నుంచి 3 గం. వరకు, శ్రీ కోమల లాడ్జి, బొన్నలగడ్డ వారి వీధి, ట్రంకు రోడ్డు, ఫోను: 376.

కడప— 12—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, మ. 2 గం. నుంచి 3 గం. వరకు, మైసూర్ మాడరన్ కెఫె, మద్రాస్ రోడ్డు.

చిత్తూరు— 13—9—63 ఉ. 9 గం. నుంచి మ. 1 గం. వరకు, భీమాస్ ఓరియంటల్ లాడ్జి, హై రోడ్డు.

వెల్లూరు— 14—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, మ. 1 గం. నుంచి 2 గం. వరకు, ప్రకాష్ గెస్ట్ హౌస్, న్యూ బెంగుళూరు రోడ్డు, ఫోను: 209.

మద్రాసు— 15—9—63 ఉ. 7 గం నుంచి మ. 12 గం. వరకు, మ. 2 గం. నుంచి సా. 4 గం. వరకు, వుడ్‌లాండ్స్ హోటల్, 1 23, ఎడ్వర్డు ఇలియట్స్ రోడ్డు, మైలాపూర్, ఫోను: 86461.

బెంగుళూరు—22—9—63 ఉ. 11 గం. నుంచి సా. 4 గం. వరకు, మద్రాస్ వుడ్‌లాండ్స్ హోటల్, 5, సంపంగి టాంక్ రోడ్డు, ఫోను: 2161.

అనంతపురం— 23—9—63 ఉ. 8 గం. నుంచి మ.12గం. వరకు, రాయల్ రిటైరింగ్ హౌస్, భద్రి బిల్డింగ్స్, బళ్ళారి రోడ్డు.

హైదరాబాద్— 24-9-63 ఉ. 9 గం.నుంచి మ. 12 గం. వరకు, మ. 2 గం. నుంచి సా. 4 గం. వరకు, తాజ్‌మహల్ హోటల్, కింగ్ కోఠీ రోడ్డు, ఫోను : 35591.

సంప్రదింపు రుసుము— రు. 10/00 న.పై. మందు చార్జీలు: రోజుకు రు.1/50న.పై., ఆపైన. కోరినవారికి లిటరేచరు పంపబడును.

**ARYAVARTA POLIO ASHRAM,**

**Aryavarta Bhawan, 79|E, Kirti Nagar, NEW DELHI - 15. (India)**

ఫోన్ : 54344, 54564

తంతి : "POLIOCURE"

పై వ్యాధుల చికిత్స గురించిన "పోలియో మెలిటిస్ అండ్ ఆయుర్వేద" అను సచిత్ర ప్రచురణ వెల రు.7—50, పోస్టేజి రు. 1—20 న.పై.